తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం 17 అక్టోబర్ 2025

పేజీలు : 8


Follow :



## దేవరకొండ దర్గా భూముల సమస్యపై ఆర్డీఓ కఠిన ఆదేశాలు

### ముతవల్లీల ఫిర్యాదుపై 48 గంటల్లో చర్యలు తీసుకోవాలని తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌కు లేఖ

దేవరకొండ, అక్టోబర్ 16(జనం సాక్షి) హ(జత్ సయ్యద్ సులేమాన్ షావలి ఖాద్రీ దర్గా ఇనామ్ భూములకు సంబంధించిన వివాదంపై దేవరకొండ రాజస్వ మండల అధికారి (ఆర్డీవో) ఎస్. రమణా రెడ్డి తక్షణ చర్యకు ఆదేశించారు. దర్గా ముతవలిలు దాఖలు చేసిన ప్రజావాణి గ్రీవెన్స్ ఫిర్యాదుపై క్షుణ్ణంగా విచారణ జరిపి నిబంధనల ప్రకారం కేవలం రెండు రోజుల్లో (48 గంటల్లో) చర్యలు తీసుకోవాలని తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు...?జిల్లా కలెక్టర్ నల్గొండ కార్యాలయం నుండి అందిన సూచన ఎండాస్మెంట్ తేది.13మేరకు ఆర్డీవో ఈ కీలక ఆదేశాలను జారీ చేశారు. దర్గా ముతవలిలు దాఖలు చేసిన రిప్రజెంటేషన్ విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ సమస్యపై నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు ఆర్డీవో తెలిపారు.?ఆర్డీవో కార్యాలయం నుండి ఎల్ ఆర్ నెంబర్ 1/2556/2025, తేది: 10.2025 న జారీ చేసిన లేఖలో "ప్రజావాణి గ్రీవెన్స్ - దేవరకొండ డివిజన్" అంశాన్ని పేర్కొన్నారు. దర్గా ముతవల్లీలు పట్టణ, మండల పరిధిలో ఉన్న దర్గా ఆస్తులు/విషయాలకు సంబంధించి ఈ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.రెండు రోజుల్లో నివేదిక తప్పనిసరి ఈ సమస్య తీవ్రత దృష్ట్యా ఆర్డీవో రమణా రెడ్డి తీవ్రంగా స్పందిస్తూ "ప్రాతినిధ్యంలోని విషయాలను క్షుణ్ణంగా విచారించి నిబంధనల ప్రకారం (02) రోజుల్లోపు అవసరమైన చర్య తీసుకోవాలని" ఇరువురు అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఈ ఆదేశాల కాపీని ఫిర్యాదు పిటిషన్‌తో పాటు తహశీల్దార్ మరియు మున్సిపల్ కమిషనర్‌కు ఫార్వార్డ్ చేశారు.?ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE REVENUE DIVISIONAL OFFICER DEVARAKONDA

Encl: As above.

గడువులోగా చర్యలు తీసుకునే భాగంగానే ఆర్డీవో ఈ ఆదేశాలు జారీ చేసినట్లు స్పష్టమవుతోంది. సమస్య పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న ముతవల్లీలు ఈ ఆదేశాలు విషయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.




### ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు

## సంసిద్ధంగా ఉండాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఈ ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుటకు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి జిల్లాలోని ఆర్డీవోలు,తహసీల్దార్లు, ఎండివోలు, ఏపీఎంలు,సీఈఓ లతో 2025- 26 ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణపై వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఆయా మండలాలలో ధాన్యం సేకరణకు చేసిన ఏర్పాట్లపై తహశీల్దార్లను,ఎంపీడీవోలను, ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు.రెండు మూడు రోజులలో అన్ని మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. అవసరమైన అన్ని పరికరాలు అమర్చుకోవాలని, ఎత్తైన ప్రదేశాలలో కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు.సిబ్బంది ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న గన్ని బ్యాగులో మాత్రమే ధాన్యం నింపాలని అన్నారు.బయటికి గన్ని బ్యాగులు ఇవ్వరాదని,వరి కోత యంత్రం ఆర్పిఎం స్పీడులో మాత్రమే నడపాలని, మెచ్యూరి అయిన తర్వాత మాత్రమే వరి కోత కోయాలని అన్నారు.సన్న వడ్లకు,దొడ్డు వడ్లకు వేర్వేరుగా గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలన్నారు.ఎరుపు రంగు త్రాడు సన్న వడ్లకు, ఆకుపచ్చ రంగు త్రాడు లావు రకం వడ్లు నింపే విధంగా సూచించాలని పేర్కొన్నారు. రైతుల వడ్లు కాంటా అయిన తర్వాత వెంటనే మిల్లులకు తరలించాలని, మండల స్థాయిలో ఎంపీడీవో, తహసిల్దార్, ఎస్ హెచ్ఓ, ఎంఏఓ కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వారు అందరూ మండల స్థాయిలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, ఏవైనా సమస్యలు ఉంటే మండల స్థాయి కమిటీ లోనే పరిష్కరించుకోవాలని తెలిపారు.మండల స్థాయిలో పరిష్కారం మిగతా7లో

## ప్రతి ఒక్కరూ సి.పి.ఆర్ శిక్షణను నేర్చుకోవాలి

○సి.పి.ఆర్ పద్ధతిని సమయానికి అమలు చేస్తే ప్రాణాలు కాపాడొచ్చు

○చౌటుప్పల్ డివిజన్ సి.పి.ఆర్. ట్రైనింగ్ టి.ఓ.టి డాక్టర్ కాటమరాజు



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సి.పి.ఆర్ ( కార్డియో పూల్మనరీ రెస్యూ సైటేషన్) ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. చౌటుప్పల్ డివిజన్ సి.పి.ఆర్. ట్రైనింగ్ టి.ఓ.టి డాక్టర్ కాటమరాజు ఈ శిక్షణను నిర్వహించారు. పోచంపల్లి మున్సిపల్ సిబ్బంది, ఎంపీడీవో ఆఫీసు సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, తహసిల్దార్ ఆఫీసు సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బందికి సి.పి.ఆర్ అవసరం దాని ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాటమరాజు మాట్లాడుతూ.. గుండె జబ్బులు, కరెంట్ షాక్‌లు లేదా ఎమర్జెన్సీ పరిస్థితుల్లో గుండె, ఊపిరితిత్తులు అకస్మాత్తుగా పని చేయనప్పుడు సి.పి.ఆర్. పద్ధతిని మిగతా 10లో

## ప్రజల్లో చైతన్యం..

## డ్రగ్స్ పై యుద్ధం..

○సుమారు రూ.40 వేల విలువ గల మద్యం సీసాలు స్వాధీనం..

○బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నలుగురు పై కేసులు నమోదు..

○మత్తు పదార్థాల వాడకం నిషేదించాలి

○డిఎస్పి రవీందర్ రెడ్డి..









**మణుగూరు, అక్టోబర్ 16 (జనంసాక్షి):** మనకెందుకులే అనుకుంటే ఏదో ఒక రోజు అది మన కుటుంబాన్ని కూడా ఛిదిమేస్తుందని గ్రహించి చెడు వ్యసనాల నుంచి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అశోక్ నగర్ ఏరియాలో కార్డెన్ సర్చ్ లో భాగంగా ప్రతి ఇంటికి ప్రతి వీధిలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ప్రజల్లో చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమాన్ని నెలరోజుల పాటు గ్రామం, పట్టణం లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజల్లో మార్పు కోసం డ్రగ్స్ పై పోలీసులు యుద్ధం చేపట్టారు. ఇటీవల భారీ స్థాయిలో మిగతా 2లో



### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుర్రపు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని దర్గ తండాకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామావత్ బాల్ సింగ్ నాయక్ కుమారుడు కోడలు రామావత్ వినయ్ కుమార్ సౌజన్యల వివాహ రిసెప్షన్ లో నూతన వధూవరులను కలిసి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారివెంట పిఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిపి ఏడ్పుల గోవింద్, రామావత్ అరుణ జ్యోతి బాల్ సింగ్, అంగోతు సుజాత చందర్ లాల్, వినోద్, గుర్రపు తండా మాజీ ఉప సర్పంచ్ రామావత్ విజయ్, జేమ్లా నాయక్, రామావత్ సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో చైతన్యం.. డ్రగ్స్ పై యుద్ధం..









గంజాయిని జిల్లా పోలీసులు పట్టుకోవడం జరిగిందన్నారు. పక్క రాష్ట్రాల్లో గంజాయి లభించడంతో మన ప్రాంతాలకు ప్రభావం పడుతుంది. యువత, మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా తమ జీవితాన్ని కాపాడుకోవాలని ప్రజలను చైతన్యపరిచారు.. అనుమానస్పదమైన వ్యక్తులు సంచరించిన, గంజాయి పట్ల అనుమానాలు ఉన్న పోలీస్ కి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావుండదని అన్నారు. సమాజంతో పాటు మన పిల్లలు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మనలో చైతన్యం రావాలన్నారు. మన చుట్టూ మూడు రాష్ట్రాలలో గంజాయి రవాణా మన జిల్లా నుంచి వెళ్లడం వల్ల దీని ప్రభావం ఎక్కువ మన పై పడుతుంది. ఒక్కసారి అలవాటు పడితే నివారించడం చాలా కష్టం. గంజాయి అమ్మిన కొనుగోలు చేసిన వాడిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులతో పాటు శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. కేవలం చిన్నచిన్న ఆనందాల కోసం మత్తు పదర్థాల వాడకం వల్ల జీవితం నాశనం అవుతుంది. తల్లిదండ్రులు సమాజం అందరి సహకారాలతో గంజాయి డ్రగ్స్ నివారించవచ్చన్నారు. వాహనదారుల లైసెన్సు వాహన కాగితాలను పరిశీలించి లేని వారికి జరిమానా విధించారు.

**అనారోగ్య సమస్యలు:**

గంజాయి డ్రగ్స్ వాడకం వల్ల శారీరక మానసిక సమస్యలు వస్తాయి. ఏ పనిమీద శ్రద్ధ పెట్టకపోవడం అప్పుడప్పుడు జ్ఞాపకశక్తి మందగించటం దీర్ఘకాలం వాడితే కోమా, స్కిజోఫ్రెనియా లాంటి మానసిక రుగ్మతలకు దారితీస్తుంది. ఊపిరి తిత్తులు క్షీణిస్తాయి. గుండె ఒత్తిడి ఎక్కువై వేగం పెరుగుతుంది. హార్మోన్ల అసమతుల్యత, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం. నిద్ర బాగా పట్టడం లేదా నిద్రలేమి సమస్యలు రావడం. మతిమరుపు, మెదడు మొద్దు బారటం మానసిక అస్థిరత ఏర్పడుతోంది.

**మనలో చైతన్యం రావాలి:**

తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడపాలి. వాళ్లు ఏం చేస్తున్నారో ఎప్పటికప్పుడు గమనించాలి. పాఠశాల, కళాశాల మానేయటం ఇంట్లో డబ్బు దొంగతనం చేయడం. ఎక్కువమంది స్నేహితులతో తిరగడం వంటివి కనిపిస్తే వెంటనే జాగ్రత్త వహించాలి. లేదా కౌన్సిలింగ్ ఇప్పించాలి. వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించాలి చెడు అలవాటు మొదలు స్నేహితుల వల్లే వస్తుంది. లేదా తల్లిదండ్రులు విచ్చలవిడిగా డబ్బులు ఇవ్వడం అధిక ప్రేమ చూపటం వల్లె చెడు వ్యసనాలకు దగ్గరవుతారు. పాఠశాల, కళాశాలలో బహిరంగ ప్రదేశాలలో గంజాయి డ్రగ్స్ వాడకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. విద్యార్థులకు, యువతకు స్పోర్ట్స్ ,గేమ్స్ ,సంగీతం, డాన్సింగ్, క్రికెట్ లాంటి వాటిపై మక్కువ పెంచేలా చేయాలి. టీవీ ఫేస్బుక్, యూట్యూబ్, ఇనిస్టాగ్రామ్ లాంటి మాధ్యమాలకు దూరంగా ఉంచాలి. సృజనాత్మకత ప్రయోగాత్మక విషయాలలో ఆసక్తి పెంచే విధంగా యువత కు అవగాహన కల్పించాలి.

తనిఖీలో భాగంగా 58 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, ఒక ట్రాలీ సుమారు రూ. 40 వేల విలువగల మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నలుగురి వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఇన్చార్జి సీఐ వెంకటేశ్వర్లు, అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, ఎస్సైలు నగేష్ ,సురేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మారేపల్లి మల్లారెడ్డి

**రామన్నపేట,అక్టోబర్ 16 (జనంసాక్షి):** మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మల్లికార్జున విద్యాసంస్థల అధినేత మారేపల్లి మల్లారెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. లీడ్ ఇండియా డా.ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు ను బుధవారం హైదరాబాదు రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ట్రష్మా రాష్ట్ర శాఖ ప్రభుత్వ సలహాదారు సతీష్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నేరేడుచర్ల (జనంసాక్షి):** మండలంలో పెంచికల్ దీన్నే సహకార సంఘం కేంద్రంలో సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ ఛైర్మెన్ సిద్ధ పంగ శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం లేకుండా తీసుకు వచ్చి ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు రామినేని హరీష్, వళ్ళంసెట్ల భుజంగ రావు,కట్ట సుధాకర్, అలవాల శ్రీధర్ ,సంఘ కార్యదరి వెంకన్న, సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### అంబులెన్స్ ఆడిట్ రాష్ట్ర అధికారి పకీర్ దాస్



**వేములపల్లి అక్టోబర్ 16 (జనంసాక్షి):** 108 అంబులెన్స్ సేవలను వేములపల్లి మండల ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని 108 అంబులెన్స్ జీవీకే ఈఎంఆర్ఐ జీహెచ్ఎస్ రాష్ట్ర ఆడిట్ అధికారి ఫకీర్ దాస్ అన్నారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని అంబులెన్స్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా అంబులెన్స్ లోని అత్యవసరసేవలకు ఉపయోగించే పల్స్ ఆక్సిమీటర్, మానిటర్, ఎఇడి,ఆక్సిజన్, మెడిసిన్స్, సిబ్బంది పని తీరు, ను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది, ఈ సందర్భం గా ఆడిట్ అధికారి పకీర్ దాస్ మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సేవలు తక్షణం మెరుగైన వైద్య సేవలు అందాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం మండలానికి 1 అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుశిక్షితులైన సిబ్బంది ప్రజలకు 24/7 ఎల్లపుడు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈసేవలను మరింతగా ఉపయోగించు కోవాలని కోరారు., ఈ కార్యక్రమంలో 108 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం,, ఈఎంఈ యల్లావుల మధు, సిబంది ఈఎంటి విమల, అజ్రకుమార్ తదితరులుపాల్గొన్నారు.



## కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం

### భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ పై ఫిర్యాదు

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్



**భువనగిరి, అక్టోబర్ 16(జనంసాక్షి)** బిఆర్ఎస్ నాయకులు తమ సోషల్ మీడియా వేదికల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోలను మార్ఫింగ్ చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న దానిని ఖండిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేసి భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో కేటీఆర్ పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక పెయిడ్ ఆర్టిస్ట్ లతో ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి వారిపై కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్, మనోజ్ ,జలీల్, మధు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ కార్డియో పల్మనరి రీససిటేషన్ శిక్షణ కార్యక్రమం



**నేరేడుచర్ల (జనంసాక్షి ):** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి సిపిఆర్ చేయడం వలన ప్రాణాలు కాపాడుకోవచ్చు అని ప్రస్తుత కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా పిల్లల నుండి వృద్ధుల వరకు గుండెపోటు సమస్యలు ఎదుర్కొంటున్నారని,బస్తీ దవాఖాన డాక్టర్ సాయి అన్నారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రామాపురం బిసి గురుకుల పాఠశాలల్లో సిపిఆర్ కార్డియో పల్మనరి రీససిటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజు వారిగా తీసుకునే ఆహారంలో, మార్పులు, జంక్ ఫుడ్, కొవ్వు పదార్థాలు అధికంగా తినడం వలన రక్తనాళాలతో కొవ్వు పేరుకుపోయి, రక్తం సరఫరా కాక గుండెపోటు గురవుతున్నారన్నారు.. సిపిఆర్ చేయడం వల్ల గుండె తిరిగి పనిచేయడం జరుగుతుందని, ప్రాణాపాయంలో ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడవచ్చు అని,రెండు అరచేతులను ఛాతీపై ఒకదానిపై ఒకటి ఉంచి 30 కంప్రెసర్స్ ఇచ్చి 2సార్లు నోటి ద్వారా శ్వాస అందిస్తూ పల్స్ బ్రీతింగ్ మొదలయ్యె వరకు చేస్తే ఆ వ్యక్తి ని 108 ద్వారా ఆసుపత్రి కి చేర్చి ప్రాణాలు కాపాడచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు,వైద్య సిబ్బంది నరసయ్య,108 సిబ్బంది నాగరాజు,మెడికల్ టెక్నీషియన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపై గుంటలను వెంటనే
# మరమ్మత్తు చేయాలి

**మధిర, అక్టోబర్ 16 (జనంసాక్షి):**
మధిర మున్సపాలిటి పరిధిలో రోడ్లు అనేక ప్రాంతాలల్లో గుంతలు పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా ఆర్ అండ్ బి అధికారులు వెంటనే రోడ్లు మరమత్తులు చేపట్టాలి అని బీజేపీ పార్టీ ఆధ్వర్యం లో గుర్నువారం స్థానిక పాత కళమందిర్ ఎదురు గా మధిర విజయవాడ రోడ్ పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా బీజేపీ జిల్లా నాయకులు రామిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ మధిర అభివృధి అంటే గుంతలు పడ్డ రోడ్లకు మరమత్తులు నిర్వహించటం కాద అని ప్రశ్నించారు. ఆర్ అండ్ బి అధికారులు కమిషన్లు వచ్చే పనులు కాదు ప్రజా సమస్యలు పై కూడా దృష్టి పెట్టాలి అని వెంటనే స్పందించి రోడ్ పై గుంతలు కు మరమత్తులు నిర్వహించాలి అని లేని పక్షం లో బీజేపీ %=ఉదీ% కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివరాజు సుమంత్ , జిల్లా కార్యదర్శులు రామిశెట్టి నాగేశ్వరరావు,కుంచం కృష్ణారావు, జిల్లా నాయకులు, చిలువేరు సాంబశివరావు,కౌన్సిల్ మెంబర్ పాపట్ల రమేష్, చిట్యాల శేషు కుమార్, పగడాల నాగేంద్రబాబు, టౌన్ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ, టౌన్ ఉపాధ్యక్షుడు మాదిరాజు సాయి రామ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న బీసీల రాష్ట్ర బంద్‌ను
# జయప్రదం చేయాలి
### టేకులపల్లి మండల బీసీ సంఘాల నాయకుల పిలుపు



**టేకులపల్లి, అక్టోబర్ 16(జనంసాక్షి):**
ఈ నెల 18న బీసీల రాష్ట్ర బంద్ కు జయప్రదం చేయాలని టేకులపల్లి మండల బీసీ సంఘాల నాయకులు గురువారం పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంలో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు నర్సింగ్ లక్ష్మయ్య అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించి,బంద్ పిలుపుకు మద్దతు తెలపాలని నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రతి పక్ష పార్టీ లు సంయుక్తంగా బీసీ రిజర్వేషన్ కోసం తొడ్పాటు అందించాలని కోరారు. బంద్ రోజున వ్యాపార సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు బిసి బందుకు సహకరిస్తూ మూసివేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ బంద్ విజయవంతం చేయాలని ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల బీసీ కుల సంఘాల నేతలు నర్సింగ్ లక్ష్మయ్య, ధర్మపురి వీర బ్రహ్మాచారి,మావునూరి రమేష్,తౌడోజు బిక్షమయ్య, గాడేపల్లి రాములు, చిర్రా వెంకటయ్య, కలుత్తూరి కంద స్వామి,బై రోజు బిక్షమయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, సింగం చిన్న రాజేశ్వరరావు,కందగట్ల సదానందం,ఆమెడవెంకన్న, ఆరేళ్ల కుమార్, అవధూర్తి దామోదర్, ఎనగందుల రామకృష్ణ పాల్గొన్నారు.



# రక్తహీనత నిర్మూలనకు పోషకాహారం అవసరం
### పోషణ మాసం సందర్భంగా కిశోర బాలికలకు, బాలురకు అవగాహన కార్యక్రమం

**హాలియా, అక్టోబర్ 16 జనంసాక్షి:**
పోషణ మాసం సందర్భంగా అనుమల ప్రాజెక్టు పరిధిలోని హాలియా సెక్టార్ జెడ్‌పీహెచ్‌ఎస్ హై స్కూల్‌లో కిశోర బాలికలు, బాలురకు గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ కె. సువర్ణ మాట్లాడుతూ కిశోర వయసులో తీసుకోవాల్సిన పోషకాహారము, పరిశుభ్రత, సరైన త్రాగునీటి ప్రాధాన్యం గురించి వివరించారు.అదేవిధంగా కిశోర బాలికలలో రక్తహీనతకు దారితీసే కారణాలు, వాటి నివారణకు ఐరన్ సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాల్సిన అవసరాన్ని సూచించారు. జంక్ ఫుడ్ తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అని, దానివల్ల అనారోగ్య సమస్యలు ఎదురుకావచ్చని తెలిపారు. పరిశుభ్రత పాటించడం, 18 ఏళ్ల లోపు బాల్య వివాహాలు చేయరాదని, అలాగే అక్రమ రవాణా, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారుల సమక్షంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె. రమాదేవి, హెచ్ఎం జీ. కృష్ణమూర్తి, టీచర్లు, సీడబ్ల్యూసీ వెంకన్న, పిహెచ్ఎన్ లుర్దు మేరీ, సిహెచ్ఓ అనసూయ, అంగన్వాడీ టీచర్లు వజ్రమ్మ, విజయలక్ష్మి, నర్మద, పుష్ప, అండాలు మరియు కిశోర బాలికలు, బాలురు పాల్గొన్నారు.

# త్రివేణిలో వరల్డ్ డిక్షనరీ డే

**ఖమ్మం, (జనంసాక్షి):**
త్రివేణి పాఠశాలలో వరల్డ్ డిక్షనరీ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విద్యార్థులకు వొకాబులరీ మరియు డిక్షనరీ ఉపయోగం మీద వ్యాసరచన , వక్తృత్వ పోటీలను నిర్వహించారు ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న ప్రపంచ నిఘంటువుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. దీనికి ప్రధాన కారణం, 18వ శతాబ్దపు ప్రముఖ నిఘంటువుల రచయిత నోవా వెబ్‌స్టర్ ఇదే రోజున జన్మించారు. భాషా అభివృద్ధికి నిఘంటువులు అందించిన సేవలను గుర్తు చేసుకోవడానికి ఈ రోజును పాటిస్తారు అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నిఘంటువుల దినోత్సవం సందర్భంగా, భాషాభిమానులు, విద్యార్థులు, పండితులు నిఘంటువుల ప్రాముఖ్యతను తెలుసుకుంటారు. భాషా పరిజ్ఞానాన్ని మెరుగు పరచుకోవడానికి, కొత్త పదాలను నేర్చుకోవడానికి, తమ సంస్కృతిని, భాషను గౌరవించుకోవడానికి వరల్డ్ డిక్షనరీ డే ప్రోత్సహిస్తుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు గారు సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న గారు మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఏబిఆర్ యూత్ ఆధ్వర్యంలో మేక సృజనకు ఘన సన్మానం

**బూర్గంపహాడ్ అక్టోబర్ 16 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం పాండవుల బస్తీ కి చెందిన క్రీడాకారిణి మేక సృజన ను బూర్గంపహాడ్ అంబేద్కర్ (ఏబిఆర్) యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. గురువారం రాత్రి పాండవుల బస్తీలో జరిగిన సన్మాన కార్యక్రమంలో మేక సృజనను ఏబిఆర్ యూత్ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏబిఆర్ యూత్ పెద్దలు మాట్లాడుతూ మేక సృజన అండర్ -19 ఫుట్ బాల్ రాష్ట్ర మహిళా జట్టుకు ఎంపిక కావటం చాలా సంతోషకరమని వారన్నారు. ఫుట్ బాల్ క్రీడల్లో మరింతగా రాణించి జాతీయ జట్టులో సైతం చోటు సంపాదిం చుకోవాలని ఆకాంక్షించారు. సృజనకు అంతా మేలే జరగాలని, చదువులో మంచి జరగాలని, ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని వారు కోరారు. గ్రామానికి, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరును తెచ్చి పెట్టాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఆర్ యూత్ పెద్దలు సీనియర్ జర్నలిస్టు తోకల మోహన్ రావు, యూత్ పెద్దలు కేసుపాక పుల్లయ్య, తోకల రవి ప్రసాద్, సిపిఎం మండల నాయకులు రాయల వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు, సభ్యులు కేసుపాక రాజేష్, అలవాల దుర్గాప్రసాద్, నందిపాటి వెంకటేశ్వర్లు, కేసుపాక రఘురామ్, తోకల సారయ్య, దుర్గాప్రసాద్, తోకల పవన్, గోడ్ల వెంకటేశ్వర్లు, ఇనపనూరి వెంకటేశ్వర్లు, మాగంటి కార్తీక్, ఆకాశ తదితరులు పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు
### డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమంలో ఎస్ ఐ మేడ ప్రసాద్

**బూర్గంపహాడ్ అక్టోబర్ 16 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ పై అవగాహన సదస్సులో ఎస్ ఐ మెడ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని సూచించారు. ఈ సందర్భంగా ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత మంచి నడవడికతో మెలగాలని, హానికర పదార్థాలకు దూరంగా ఉండాలని, మంచి చదువుతో పాటు, మంచి అలవాట్లతో మెలగాలని, మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరపున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ చిన్నా మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు, సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని అన్నారు. మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సిహెచ్ నాగేశ్వరావు, ఎన్ఎస్ఎస్ పివో జి. శ్రీనివాస్ అధ్యాపక బృందం, కానిస్టేబుల్ పిచ్చయ్య, రాము, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ ఒద్దు జీవితం ముద్దు

## ఒక్క క్షణపు మత్తు, జీవితకాలమైన కలల్ని నాశనం చేస్తుంది








**అశ్వరావుపేట అక్టోబర్16,(జనంసాక్షి):** అశ్వరావుపేట మండలాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు అశ్వరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు లిచైతన్యంలి పేరుతో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి తెలిపారు.దీనిలో భాగంగా.. అశ్వారావుపేట మండలంలో మాదక ద్రవ్యాల సమూల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు భాధ్యతను నిర్వర్తించాలని అశ్వరావుపేట సీఐ నాగరాజు రెడ్డి పిలుపునిచ్చారు.లిచైతన్యంలి పేరుతో నెల రోజుల పాటు అశ్వారావుపేట మండలం వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన కోసం అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ రోజు అశ్వారావుపేట రింగ్ సెంటర్ వద్ద మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను గురించి అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల రోజుల పాటు పోలీసులు చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు భాధ్యతగా సహకారం అందించాలని కోరారు.మత్తుకు బానిసలుగా మారిన యువత తమ అమూల్య మైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వారిలో చైతన్యం నింపేందుకే జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అశ్వరావుపేట పట్టణంలో గంజాయి హాట్స్పాట్స్ లో నిత్యం తనిఖీలు చేపట్టడం, ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తూ పట్టుబడితే వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం,వాహన తనిఖీలు వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా నిషేదిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ,సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. చైతన్యం SAY NO TO DRUGS-YES TO LIFE కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు ఎస్సైలు రామ్మూర్తి అఖిల మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముచ్చ సుధాకర్ నియామకం

**టేకులపల్లి, అక్టోబర్ 16(జనంసాక్షి):** కోయగూడెం ఓపెన్ కాస్ట్ లోని ఎల్ ఎస్ ఎన్ క్యాంప్ ఇన్చార్జిగా కొనసాగుతున్న మచ్చా సుధాకర్ ను సింగరేణి కోల్ మైండ్స్ కాంట్రాక్ట్ %డ% ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి యూనియన్ అనుబంధం) చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులయ్యారు.ఈ మేరకు ఐ ఎన్ టి యు సి యూనియన్ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఆదేశాలతో అసంఘటిత కార్మిక సంఘం ఇల్లందుఇన్చార్జి గోచికొండ సత్యనారాయణ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఎస్ ఎల్ ఎన్ ఓ బి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై, కే ఓ సి ఓపెన్ కాస్ట్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కూడా చర్చించడానికి, ఐఎన్టీయూసీ తరపున కార్మికులకు అండగా ఉండటానికి ప్రత్యేకంగా ముచ్చ సుధాకర్ ని నియామకం జరిపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియమితులైన సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కార్మికుల సమస్యల పట్ల స్పందిస్తూ వారికి అండగా ఉంటూ అహర్నిశలు కృషి చేస్తానన్నారు.తనను ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందజేసిన నియామక పత్రాన్ని కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కి సుధాకర్ నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూక్యా నాగేశ్వరరావు,పిట్ సెక్రటరీ కోసూరి సత్యనారాయణ, మేకల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు తేల్చాకే ఎన్నికలకు వెళ్లాలి

- 42% రిజర్వేషన్లను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దాం
- అఖిలపక్ష నాయకుల మద్దతుతో బీసీ బంద్
- పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయండి



**చౌటుప్పల్ అక్టోబర్ 16 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చిలకల శ్రీనివాస్ యాదవ్ , బీసీ యువజన సంఘం మునుగోడు నియోజ వర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం 18 అక్టోబర్ 2025న జం గబోయే "తెలంగాణ బంద్" కు మద్దతుగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని కళాశ్రీ ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో వివిధ వ్యాపార సంఘాల అధ్యక్షులు, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ కుల సం ఘాల నాయకులు, అలాగే పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని బంద్కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నాయకులు మాట్లాడుతూ "బీసీలకు హక్కైన 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం తక్షణం అమలు చేయాలి. బీసీలను నిర్ల"ఈ ఉద్యమం బీసీల న్యాయహక్కుల కోసం, ఏ పార్టీకి వ్యతిరేకం కాదు. అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు కలసి బీసీల సాధనలో భాగ స్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో. మాజీ ఎంపీపీ& సర్పంచ్ బొంగు జంగయ్య గారు, సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఆదిమూల శంకర్, కుమ్మరి సంఘం అధ్యక్షులు సిలివేరి శ్రీను ,బీసీ విద్యార్థి విభాగం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బండి గారి శ్రీధర్, బీసీ సెల్ ఐటి కన్వీనర్ సూర్య అన్న బోయిన, క్లాత్ షోరూం అధ్యక్షులు శ్యామ్, మెకానిక్ సంఘం అధ్యక్షులు ఉడుగు నాగరాజు, బిసి యువజన నాయకులు ఉప్పుగుల నాగరాజుగౌడ్, రజక సంఘం అధ్యక్షులు యాదగిరి, స్వర్ణకార సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ సంతోష్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కొండూరు వెంకటేష్ ,సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివప్రసాద్, కుమ్మరి సంఘం కో కన్వీనర్ సైదులు బీసీ , జోర్రిగల ఎల్లేష్, యాదవ సంఘం నాయకులు పాక చిరంజీవి, తెలంగాణ ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి, పెద్ద గొని రమేష్ ,యాదవ సంఘం నాయకులు వెంకటేష్, రవి , బి వన్ యాదవ్ , గౌరీ శంకర్ , గౌడ సంఘం నాయకులు కుమార్ ,కిరణ్ కుమార్ , వనం రాజు , సుభాష్ ,మల్లేశం బాబు , రాజు, బొల్లోజు విష్ణు చారి బీసీ సంఘాల నాయకులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు, కుల సంఘాల నేతలు, రాజకీయ పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రేపటి ఆరోగ్యకరమైన దేశానికి నేటి సురక్షితమైన ఆహారం కీలకం

### ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భం'గా భువనగిరి జీనియస్ హై స్కూల్ విద్యార్థులు ఆహార భద్రతపై అవగాహన కార్యక్రమం

**భువనగిరి అక్టోబర్ 16(జనం సాక్షి)** ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భం'గా భువనగిరి జీనియస్ హై స్కూల్ విద్యార్థులు ఆహార భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్థానిక రైతు బజార్ ప్రాంగణంలో నాటిక రూపంలో ఆహార భద్రత ప్రాముఖ్యతను ప్రదర్శించగా, భువనగిరి రైల్వే స్టేషన్ వద్ద ఆరోగ్యకరమైన ఆహారం, పోషకాహారాల ప్రాధాన్యం మరియు ఆహార భద్రతపై ప్లే కార్డులు ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. అందరూ ఆరోగ్యకరంగా ఉండాలంటే సురక్షితమైన ఆహారం అందుబాటులో ఉంచుకున్నప్పుడే ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించుకోవడం సులభం అవుతుందని పాఠశాల ప్రిన్సిపల్ బి స్వర్ణలత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యు భవాని, సిహెచ్ సింధు, జె ఉమాదేవి, పి ఈ టి కొండల్ రెడ్డి శ్రీకాంత్ , విద్యార్థులు పాల్గొన్నారు.



# అధ్యక్షుడి ఎంపిక కోసం.. సంఘటన సృజన్ అభియాన్..

### ముఖ్యఅతిథిగా ఏఐసీసీ పరిశీలకుడు జాన్సన్ అబ్రహం..

### పార్టీ శ్రేణుల నుంచి అభిప్రాయ సేకరణ..

**మణుగూరు, అక్టోబర్ 16 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పారదర్శకంగా జిల్లా అధ్యక్షుడు ఎన్నిక కోసం సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఏఐసీసీ పరిశీలకులు జాన్సన్ అబ్రహం అన్నారు. గురువారం ఇల్లందు క్లబ్బులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శిలు నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ పరిశీలకుడు జాన్సన్ అబ్రహం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలాలు లోని పార్టీ శ్రేణుల నుంచి అభిప్రాయాలను సేకరించి అధ్యక్షుడి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పోటీకి ఇల్లందు గెస్ట్ హౌస్ లో సీక్రెట్ గదిలో ఒక్కొక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన అభిప్రాయ సేకరణ తో సమర్థవంతమైన అధ్యక్షుడిని నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పొదెం వీరయ్య, జిల్లా మండల నాయకులు కార్యకర్తలు మహిళల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల పక్కనే పందుల షెడ్డు..

## దుర్వాసనతో తల్లడిల్లి పోతున్న, పిల్లలు ఉపాధ్యాయులు..





**చింతపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి)**
చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలోని జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాల వద్ద నిర్మించిన పందుల షెడ్‌ల కారణంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పందుల షెడ్ల నుండి వచ్చే దుర్వాసన వలన తరగతి గదుల్లో ఉండటం కూడా కష్టంగా మారిందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే వంట కార్మికులు కూడా వంట చేయడం కష్టంగా మారిందని, "ఇలాంటి పరిస్థితుల్లో మేము పనిచేయలేము" అని హెడ్మాస్టర్ కి తెలిపారు. అదేవిధంగా పాఠశాల పరిసర ప్రాంతాల్లో పందుల సంచారం ఎక్కువై, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలకు వచ్చి తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేశారు.ఈ సమస్యపై పాఠశాల హెడ్‌మాస్టర్ గ్రామ సెక్రటరీకి పలు మార్లు తెలియజేసినప్పటికీ, తగిన చర్యలు తీసుకోలేదని సమాచారం. గత అక్టోబర్ 10, 2025న అధికారికంగా నోటీసు ఇచ్చినప్పటికీ, "13.10.2025 నాటికి అన్ని షెడ్లను తొలగిస్తాం" అని హామీ ఇచ్చి ఇప్పటివరకు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని హెడ్‌మాస్టర్ తెలిపారు. గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ, "ఈ షెడ్ల నిర్మాణానికి ఇప్పటికే గ్రామ శివారులో స్థలం కేటాయించాం. అయినప్పటికీ సంబంధితులు అక్కడ నిర్మాణం చేపట్టకుండా పాఠశాల వద్దనే కొనసాగిస్తున్నారు" అని పేర్కొన్నారు.స్థానికులు పాఠశాల పరిసరాల పరిశుభ్రత కోసం వెంటనే షెడ్లను తొలగించి, విద్యార్థుల ఆరోగ్య భద్రతను కాపాడాలని గ్రామ అధికారులను కోరుతున్నారు..




# అధిక పాల దిగుబడికి మేలు జాతి పశువులతోనే సాధ్యం

**మధిర, అక్టోబర్ 16 (జనంసాక్షి):**
అధిక పాల దిగుబడి మేలు జాతి పశువులతోనే సాధ్యమని మండల పశు వైద్యాధికారి ఎన్ ఉమా కుమారి అన్నారు. మధిర మండలంలో దెందుకూరు, సిద్ధినేని గూడెం గ్రామాలలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలను నిర్వహించి మూగజీవాలకు టీకాలు వేశారు. మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు సందర్శించి మాట్లాడుతూ దెందుకూరు గ్రామంలో ప్రభుత్వం ఇందిరా మహిళ డైరీ ద్వారా లబ్ధి పొందిన గేదెలను సందర్శించి లబ్ధిదారులకు పలు సూచనలు చేస్తూ శాస్త్రీయ పెంపకం ద్వారా వైద్యుల సలహాలతో అధిక పాల దిగుబడుకు దాణా పచ్చి మేత మేపాలని, తద్వారా రెండు పూటలా తీసిన పాలను ఇందిరా మహిళా డైరీ కేంద్రానికి పంపించాలని తద్వారా ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు, గోపాలమిత్ర, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 19న హెల్తీపై హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల హెల్తీపై హాస్పిటల్ వార్షికోత్సవం సందర్భంగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ తీసుకున్న న్యూరో ఫిజీషియన్ డాక్టర్ మతకాల అపర్ణ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు హాస్పిటల్ యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో పంపారు.ఈ వైద్య శిబిరంలో ఫిట్స్, మెమరీ లాస్,పక్షవాతం, పార్కిన్సన్ వ్యాధి, మైగ్రేన్ తలనొప్పి, తలనొప్పి, నరాల బలహీనత, చేతులు, కాళ్ల నొప్పులు ,మెదడు ఇన్ఫెక్షన్లు,నిద్ర సమస్యలు ,వెన్నుపూస నొప్పి, మెదడు నరాలకు సంబంధిం చిన వ్యాధులు వంటి సమస్యలపై ప్రత్యేక వైద్య సేవలు అందించబడతాయని తెలిపారు.ఓపీ ఫీజు లేదని, దీర్ఘకాలిక వ్యాధులు, నడుము నొప్పులు, వెన్నునొప్పులు, నరాల బలహీనత, షుగర్, బీపీ వంటి సమస్యలకు నిపుణులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.అవసరమైన రోగులకు ఈసీజీ, ఎక్స్‌రే, ఇతర టెస్టులు 50శాతం తగ్గింపుతో చేయబడతా యన్నారు. ఆరోగ్యశ్రీ సౌకర్యం కూడా అందు బాటులో ఉందని తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత డయాలసిస్ సేవలు, కిడ్నీ చికిత్స లు, విరిగిన ఎముకలకు ఉచిత శస్త్రచికిత్సలు కూడా చేయబడతాయన్నారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్స్ 7075941757, 9949641757 లలో సంప్రదించవచ్చని తెలిపారు.ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# చిరుధాన్యాలతో చిన్నారులకు చక్కని ఆరోగ్యం

## చిరుధాన్యాలు, ఆకు కూరలు, కూరగాయలు,పై అవగాహన

**చింతపల్లి, అక్టోబర్ 16(జనంసాక్షి)**
చిరుధాన్యాలతో చిన్నారులకు చక్కని ఆరోగ్యం అందించ గలుగుతామని ఐసిడిఎస్ సిడిపిఓ సక్కుభాయి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని పోషణ అభియాన్ కార్యక్రమం లో భాగంగా చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో కార్యక్రమాలు నిర్వహించాలని గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తమతమ కేంద్రాల పరిధిలో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.చిరుధాన్యాలు, ఆకు కూరలు, కూరగాయలు, పోషణ యొక్క ప్రాముఖ్యత అవగాహన కల్పించారు. 1000 రోజుల ప్రాముఖ్యత, రక్తహీనత, ఒబెసిటీ గురించి తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, డాక్టర్ శ్రీదేవి, సూపర్ వైజర్ పార్వతి, సుగుణ, అంజమ్మ, మండలంలోని అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## కల్లూరు మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**కల్లూరు అక్టోబర్ 16(జనంసాక్షి)**
సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కల్లూరు మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోనిఎర్రబోయినపల్లి గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రన్నీ కల్లూరు కలెక్టర్ అజయ్ యాదవ్ తాసిల్దార్ పులి సాంబశివుడు, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి మద్దతు ధర అందించేందుకుగాను ముందస్తు ప్రణాళికతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారుల మాటలు నమ్మి తమ పంటలను తక్కువ రేటుకు అమ్ముకొని నష్టపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సంబంధించి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రవాణా చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని తమ పంటలను మద్దతు అమ్ముకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. అనంతరం కల్లూరు మార్కెట్ యార్డ్ నందు కల్లూరు మత్స్యకారుల కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో 94 మంది మహిళా మత్స్యకారులకు మంజూరైన గుర్తింపు కార్డులను అదేవిధంగా. ముగ్గు వెంకటాపురం గ్రామంలో 182 మంది మత్స్యకారులకు మంజూరైన ఐడికార్డులను అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మట్టా రాగమయి సంగించారు. మహిళల జీవనోపాధికి ఉపాధి కల్పించటమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. మత్స్య కార్మికులకు చేపల మార్కెట్ కొరకు పాత బస్టాండులో స్థలంతో పాటుగా అవసర మైన సౌకర్యాలు ప్రభుత్వం తరుపున కల్పించటం జరగుతుందని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపల పెంపకం కోసం ఫ్రీష్ పాండ్స్, మొబైల్ వాహనాలు కూడా సబ్సీడీపై అందించటం జరుగుతుందన్నారు. వృతిపరంగా అభివృద్ధి చేందుకు ఆధునీక సాంకేతిక విజ్ఞానం పరికరాలను అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. తమ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు సముచిత న్యాయం కల్పిస్తుందన్నారు. కల్లూరులో ఏఎంసిలో ధాన్యం నిల్వల కోసం కొత్తగా గోదాములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులను అదుకునేందు తమ ప్రభుత్వం రూ.1500 కోట్లతో పంటల బీమా పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం కప్పలబంధం గ్రామ నివాసి ప్రభుత్వ ఉపాధ్యాయులు కీర్తిశేషులు వేముల శ్రీనివాసరావు దశదిన కార్యక్రమంలో పాల్గొని శ్రీనివాసరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్స్ నుంచి మంజూరైన ఆరు లక్షల రూపాయల చెక్కును ఎంఈఓ పత్తిపాటి నివేదిత, ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, యుటిఎఫ్ బాధ్యుల తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం బత్తులపల్లి గ్రామంలో కత్తి కృష్ణారెడ్డి మాతృమూర్తి కత్తి సీతమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఫిషరీస్ ఎఫ్డిఓ శివప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్, ఏనుగు సత్యంబాబు, కీసర మోహన్ రెడ్డి,పొట్రు అర్జున్ రావు, ఆలకుంట నరసింహారావు, జిల్లెల్ల కృష్ణారెడ్డి, జంగా పిచ్చి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు పూర్తి మద్దతు

## డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఈ నెల 18న బీసీ జేఏసీ నిర్వహించతలపెట్టిన తెలంగాణ బంద్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు సూర్యాపేట డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ గురువారం తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ లో పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

# ఈ నెల 18 న నిర్వహించే బీసీల బంద్ విజయవంతం చేయండి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్




**కోదాడ,( జనంసాక్షి):**
స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకి 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు లో స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈ నెల 18 న నిర్వహించే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ లో సకల జనులు పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్ అన్నారు. స్థానిక పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో వెంకన్న గౌడ్ మాట్లాడుతూ బీసీలకి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని, కోర్ట్ లలో క్లియర్ చేసిన తర్వాతనే నిర్వహించాలి అని, డెడికేషన్ కమిషన్ రిపోర్ట్ ఇచ్చాక, కులగణన లెక్క తీసిన తర్వాత మా జనాభా 56 శాతం ఉంటే కేవలం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన కూడా కొంత మంది ఓర్వలేక పోతున్నారు అని అన్నారు. మేము ఏమైనా ఎమ్మెల్యే, ఎంపీ మంత్రి పదవి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి పదవులు, అడుగుతున్నామా అని, కేవలం సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్ లు మాకు ఇస్తుంటే ఓర్వకుండా కోర్ట్ లలో కేసులు వేసి మా నోటీకాడి ముద్దను లాగివేస్తున్నారు అని అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఇస్తే మేమేమైన అడ్డుపడ్డమా అని ప్రశ్నించారు. జీఓ నెంబర్ 9 పై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో మారిజర్వేషన్ల జోలికి ఎవ్వరు రావొద్దని,42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఈ నెల 18 న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ లో అందరూ పాల్గొని, ఈ బంద్ కి విద్య సంస్థలు, వ్యాపార సంస్థలు, వాణిజ్య సంస్థలు, ఆర్టీసీ, సకల జనులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐతగొని జనార్దన్,జాతీయ నాయకులు సిరికొండ శ్రీనివాస్, మేకల లక్ష్మయ్య, సత్యనారాయణ యాదవ్, కాశయ్య గౌడ్, నాగేశ్వరరావు, కృష్ణ యాదవ్, రమేష్ గౌడ్, రవీందర్ మాదిగ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జిపిఓ ల సంఘం అధ్యక్షుడిగా వల్లంపట్ల పోషయ్య

**మిర్యాలగూడ, అక్టోబర్ 15,(జనంసాక్షి):**
త్రిపురారం మండలం (జిపిఓ)ల సంఘం నూతన అధ్యక్షుడిగా వల్లంపట్ల పోషయ్య ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కమిటీలు అధ్యక్షుడిగా దుర్గపల్లి జి పి ఓ గా ఉన్న వల్లంపట్ల పోషయ్య, ప్రధాన కార్యదర్శిగా మట్టపల్లి గురవయ్య, ఉపాధ్యక్షుడిగా పల్లా ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా భానోత్ రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని తహసిల్దార్ గాజుల ప్రమీల,ఆర్ ఐ గుండెబోయిన సైదులు, సీనియర్ అసిస్టెంట్ కల్పన లు ప్రత్యేకంగా అభినందించిప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారులు అవి రెండ్ల సైదులు, చిలకల సైదులు యాదవ్, అంతటి నరసింహారావు,పగడాల సైదులు,లక్ష్మల్ల లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ అశాస్త్రీయంగా ఉంది

## ఆర్ఆర్ఆర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 17వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్ష వంటావార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : సిపిఎం పిలుపు



**భువనగిరి, రూరల్ 16(జనం సాక్షి)**
రీజనల్ రింగ్ రోడ్డులో (ఆర్ఆర్ఆర్) భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, ఆలైన్మెంట్ ను మార్చాలని, భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని ఈ నెల 17న సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్ష - వంటావార్పు పెద్ద ఎత్తున రైతులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మా, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. భువనగిరి మండల పరిధిలోని ఎర్రంబల్లి గ్రామంలో రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ, అంజయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించకుండా, భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్మించ తలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ అశాస్త్రీయంగా ఉన్నదని విమర్శించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా రూపొందించిన అలైన్మెంట్లు మార్చాల్సిందేనని డిమాండ్ చేశారు. ముందు నిర్ణయించిన ప్రకారం 40 కిలోమీటర్ల దూరంలో రూపొందించిన మొదటి అలైన్మెంట్ అమలు చేయాలని సూచించారు. మంత్రుల, ఎమ్మెల్యేల, పెట్టుబడిదారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు కాపాడడానికి అలైన్మెంట్ మార్చారని వారు విమర్శించారు. 100 మీటర్ల వెడల్పుతో రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని, రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు. ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ, తర్వాత దాన్ని మార్చి రెండోసారి ఆలైన్మెంట్, ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని ఇందులో రాజకీయ అండదండలు, డబ్బు, పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా ఎకరం , రెండు, మూడెకరాలున్న చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా 2013 చట్టం ప్రకారం గ్రామ సభలు పెట్టాలని, భూమికి భూమి ఇవ్వాలనీ, మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలనే డిమాండ్స్ తో ఈనెల 17వ తేదీన నిర్వహిస్తున్న నిరసన దీక్ష - వంటావారపు కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వాసితులు గొర్ల వైకుంఠం, గొర్ల రాములు, నోముల యాదగిరి, అన్నపర్తి నరసింహ, అన్నపర్తి వెంకటేష్, అన్నపర్తి సురేష్, సిరికొండ భూమయ్య, అన్న మపర్తి ప్రమోద్, నల్లవళ్ళ చంద్రమౌళి, సిరికొండ ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో గురువారం సిడిపిఓ ఖతీజ సమక్షంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ మాసం సందర్భంగా ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రసాన నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పిల్లలకు ఇవ్వాలని ఆరు నెలలు నిండిన పిల్లలకి అదనంగా ఆహారం పెట్టాలన్నారు. ఏడవ నెల నుండి అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలమృతం జావలాగా చేసి పిల్లలకు తినిపించాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పుట్టిన పిల్లల నుంచి మూడు సంవత్సరాల పిల్లల వరకు గుడ్లు, పాలు, బాలమృతం ఇస్తున్నారన్నారు. పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పోషక ఆహారాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మంజుల, అంగన్వాడీ టీచర్ జ్యోతి, హసీన, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడిచేసిన వ్యక్తులపై కేసు

**కారేపల్లి, ఆక్టోబర్16(జనంసాక్షి) :**
మహిళలపై దాడి చేసిన గాయపర్చిన ముగ్గురు వ్యక్తులపై గురువారం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమదైంది. కారేపల్లి ఎస్సై బైరు గోపి తెల్పినవివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం గాంధీనగర్ ఈసాల కోటమ్మ ఈనెల 2వ తేదిన తన వ్యవసాయ భూమిలో గేదెలు మేపుతుండగా ఆదేగ్రామానికి చెందిన ఈసాల వెంకన్న, ఈసాల ఉదయ్, ఈసాల రాకేష్ లు దాడికి పాల్పడి గాయపరిచారు. బాధితురాలు ఈసాల వెం కోటమ్మ పిర్యాదు మేరకు 296(బీ),115(2),74, 351(2) రి/డబ్ల్యూ 3(5) బీఎన్ఎస్ సేక్షన్ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఉపాధ్యాయులతో పాఠశాల తనిఖీ బృందాల ఏర్పాటు సరైంది కాదు

## టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టి ఎస్ యు టి ఎఫ్) భువనగిరి మండలం సభ్యత నమోదు కార్యక్రమం భువనగిరి మండలంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులచే ఏర్పాటు చేయబడు పాఠశాలల తనిఖీ బృందాలు సరైంది కాదని అనేక మంది ఉపాధ్యాయులను విద్యాబోధనకు దూరం చేయడమే అవుతుందని, అందుకే ఈ ప్రక్రియను ఉపసంహరించుకోవాలన్నారు. పాఠశాలల తనిఖీ,పర్యవేక్షణ కోసం మండల స్థాయిలో మండల విద్యాధికారి-1- మండల విద్యాధికారి -2 పోస్టులను మంజూరి చేయాలనీ,, డిప్యూటీ ఇవో, డీఈవో పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జివి రమణారావు, అధ్యక్షులు పి.సుదర్శన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రవీందర్, మల్లేశం,ఆశాలత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం






**తుంగతుర్తి అక్టోబర్ 16 (జనం సాక్షి)** పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్లనే మహిళలు పూర్తిగా ఆరోగ్యంగా ఉంటారని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న లు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్త గూడెం గ్రామంలో నిర్వహించిన ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమంలో హాజరై మాట్లాడారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని , చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదల, శారీరక, మాన సిక వికాసం కోసం అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. ముందుగా తహసిల్దార్ దయానందం, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీజ, జిల్లా అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణ పై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు. ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది అన్నారు. భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు.ఒక కుటుంబం,గ్రామం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని అన్నారు. అనంతరం ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్న ప్రాసనలు, అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ, సూపర్వైజర్లు కైరున్నీసా బేగం, మంగ, అనురాధ, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

# మిరపలో నల్ల తామర పురుగులు నివారణ

**హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్, కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మిరప పంటలో నల్ల తామర పురుగుపై ముందు వరుస ప్రదర్శన**



చింతలపాలెం(జనంసాక్షి) చింతలపాలెం మండలం,దొండపాడు గ్రామంలో రైతు కలగొట్ల రామిరెడ్డి పొలంలో మిరప పంటలో నల్ల తామర పురుగుపై అవగాహన కోసం హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ కొండమల్లెపల్లి,నల్గొండలో సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రాజా గౌడ్ మరియు కృషివిజ్ఞాన కేంద్రం లో సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ డాక్టర్ నరేష్ గౌడ్ల ఆధ్వర్యంలో ముందు వరుస ప్రదర్శన నిర్వహించబడింది.ఫీల్డ్ సందర్శన సమయంలో, శాస్త్రవేత్తలు నల్ల తామర పురుగు వల్ల నష్టం,దాని లక్షణాలు, మరియు నివారణ చర్యల గురించి వివరంగా వివరించారు.అనుమానిత మొక్కలపై త్రిప్స్ నష్టం గుర్తించే పద్ధతులను ప్రదర్శించారు మరియు జీవసంరక్షణ, సేంద్రీయ మరియు రసాయన నియంత్రణ పద్ధతులను సూచించారు.రైతులకు ఉపయోగకరంగా ఉండే వివిధ ఇన్‌పుట్‌లు కూడా పంపిణీ చేయబడ్డాయి, వాటిలో నీమ్ పొడి, ట్రికోడర్మా,పొంగామియా ఆయిల్, సుడోమోనాస్ ఫ్లోరెసెన్స్ 0.5, జిగట అట్టలు,ఇమిడక్లోప్రిడ్ 17.8% ఎస్ఎల్ ఇంకా ఇతర రసాయనాలు రైతుకు అందజేసారు .శాస్త్రవేత్తలు ఈ పదార్థాలను సరైన మోతాదు మరియు ఉపయోగ విధానాలపై సూచనలు ఇచ్చారు.అలాగే,మిరప పంటలను పరిశీలించి,రైతు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అన్ని సందేహాలను నివృత్తి చేశారు.ఈ విధమైన ఫీల్డ్ సందర్శనలు,విద్యార్థులు మరియు రైతులను సైంటిఫిక్ పరిజ్ఞానంతో కలిపి, సైద్ధాంతిక జ్ఞానాన్ని ప్రాక్టికల్ అనుభవాలతో అను సంధానించడంలో సహాయ పడుతు న్నాయి.ఈ కార్యక్రమంలో ఆంధ్ర లోయోలా కళాశాల విద్యార్థులు పి.పూజిత,డి.శరణ్య, డి.నేహా ప్రియాంక,కె.పద్మావతి,కె.హరిక, పి.సుశ్మిత పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సంసిద్ధంగా ఉండాలి

కాని వాటిని మాత్రమే జిల్లా స్థాయి కమిటీకి నివేదించాలని అన్నారు. జిల్లాస్థాయిలో కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చని అన్నారు.జిల్లాలో ఈ ఖరీఫ్ ధాన్యం అక్టోబర్ 4వ వారం నుండి మార్కెట్ కు వచ్చే అవకాశం ఉందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు, తేమను కొలిచేయంత్రాలు ,ధాన్యాన్ని తూర్పార బట్టే యంత్రాలు, గన్ని బ్యాగులు సమకూర్చుకోవాలని చెప్పారు.ధాన్యం కాటా అయినా వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని, వాటి లెక్క ప్రకారం రైతులకు డబ్బులు చెల్లించే ఏర్పాటు చేయాలన్నారు.అంతరాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న మండలాల్లో పక్క రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుని,గత సంవత్సరంలో గుర్తించిన సమస్యలన్నింటిని ఈ సంవత్సరం లేకుండా చూసుకోవాలని చెప్పారు.అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా పౌర పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాము, డిఆర్డిఓ పిడి వివి.అప్పారావు, డిసిఓ పద్మ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నాగేశ్వర్ శర్మ,సివిల్ సప్లై అధికారులు శ్రీనివాస్ రెడ్డి, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫన్, స్పీడ్ మ్యాథ్స్ పై అవగాహన

రామన్నపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి): మండలం లోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో గురువారం తెలుగు విశ్వ విద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్, గణితావధాని ఈ.చంద్రయ్య విద్యార్థులకు ఫన్ మ్యాథ్స్, స్పీడ్ మ్యాథ్స్, బేసిక్స్, ఈజీ మ్యాథ్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు గణితం అంటే భయం పోగొట్టేలా, కాంపిటీషన్ ఎగ్జామ్ లలో, నిత్య జీవితంలో మ్యాథ్ సులభంగా చేయడం బేసిక్స్ పై శిక్షణనిచ్చి వారిచే గణితం చేయించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు మ్యాథ్స్ పై భయం వదిలి ఇష్టంతో సులభంగా మ్యాథ్స్ చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యా యులు దొడ్డి స్వామి కోరారు. ఈ కార్య క్రమంలో రిటైర్డ్ ఉపాధ్యా యులు అబ్దుల్ కరీం, ఉపాధ్యాయులు కుక్కడపు రమేశ్, తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్, మంజుల, త్రివేణి ప్రసాద్, మంజుల, సరోజ, పాల్వంచ హరికిషన్, గణేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 18న జరిగే రాష్ట్ర బంద్ కు సీపీఐ మద్దతు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్ల సాధనకై వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ జేఏసీ బంద్ ఫర్ జస్టిస్ పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సీపీఐ పట్టణ కమిటీ సంపూర్ణ మద్దతుతో పాటు బంద్ లో పాల్గొంటామని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు తెలిపారు.జిల్లా కేంద్రంలోని ధర్మబిక్షం భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధన తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలన్నారు.బీసీ బిల్లును ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవటాని ఎలాంటి ప్రయత్నం చేయలేదని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ పట్టణ నాయకులు ఎడెల్లి శ్రీకాంత్, దేశగాని హేమలత, ఐతరాజు లింగయ్య, పల్సా రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## సన్న రకాలకు 500 బోనస్ అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం:తహసిల్దార్ లాలూ నాయక్

**పెన్ పహాడ్ అక్టోబర్ 16(జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి రైతులు లబ్ధి పొందాలని తహసిల్దార్ ధరావత్ లాలూ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దొడ్డు రకం, నారాయణ గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దలారులకు విక్రయించుకొని మోసపోకుండా ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు 17శాతం తేమ వచ్చే విధంగా ఆరబెట్టుకొనీ తాలు, మట్టి పెళ్లలు లేకుండా నాణ్యతతో కూడిన ధాన్యాన్ని తీసుకురావాలని, సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా తూర్పార పట్టడం వల్ల ధాన్యం శుభ్రంగా ఉంటుందన్నారు. అలాంటి ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,389, సాధారణ రకం ధాన్యానికి రూ.2,369, ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. ధాన్యాన్ని తరలించిన రైతులు వారి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పట్టా దార్ పాస్ బుక్ జిరాక్స్ లు నిర్వాహకులకు అందించాలని కాంటావేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ కాగానే 48 గంటల్లో రైతులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ చెయటం జరుగుతుంది అని తెలిపారు. రైతులు నిర్వాహకులకు సహకరించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం రైతుల కోసం



రూపొందించిన ఎరువుల పంపిణీ కార్డును ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ మామిడి శ్రీనివాస్, సీఈఓ ఆలకుంట్ల సైదులు, డైరెక్టర్లు బజార్, శ్రీనివాస్, సైదులు, జగదీశ్ రెడ్డి,రాంరెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, నాయకులు గజ్జెల సైదిరెడ్డి, మల్లారెడ్డి, ధర్మారెడ్డి, సిబ్బంది లక్ష్మారెడ్డి, వీరారెడ్డి, సతీష్, రైతులు హమాలీలు, తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి - తెలంగాణ రైతు సంఘం

**కారేపల్లి, ఆక్టోబర్16(జనంసాక్షి) :**
ఆరుగాలం కష్ట పడిన రైతన్నకు మద్దతు ధర దక్కాలంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన పంటలను ప్రభుత్వమే కొనాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు లు డిమాండ్ చేశారు. గురువారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కారేపల్లి మండలంలో పత్తి పంట విస్తీరణ పెరిగిందన్నారు. పత్తి కొనుగోలుకు ప్రభుత్వం వెంటనే సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలన్నారు. మిర్చి పంటకు పెట్టుబడులు అధికంగా పెరిగాయాని దానితో



పాటు దిగుబడులు తగ్గటం, రేటు లేక పోవటంతో రైతు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి రైతు అప్పుల పాలు కాకుండా, మనోధైర్యం దెబ్బతినకుండా ఉండాలని ప్రభుత్వం మిర్చి, మొక్కజన్న, పెసర పంటలను కొనుగోలుకు కేంద్రాలని తెరవాలనికోరారు. ఆకాల వర్షాలతో పత్తి, పెసర, మొక్కజన్న పంటలు నష్టపోయాయని, పోలాలు మేటలు వేసాయని వారికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఖరీఫ్ ధాన్యం బోనస్, రబీ రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పండుగ కొండయ్య, వల్లభినేని మురళి, కరపటి సీతారాములు, పాసిన్ని నాగేశ్వరరావు, దాసరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పాపినేని కుటుంబానికి నున్నా పరామర్శ

**కారేపల్లి, ఆక్టోబర్16(జనంసాక్షి) :**
కారేపల్లి మండలం మాధారంలో ఇటివల మృతి చెందిన పాపినేని వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమంలో గురువారం మాధారంలో జరిగింది. ఈకార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరై పాపినేని వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. మాధారం శాఖ కార్యదర్శి అయిన వెంకటేశ్వర్లు కుమారుడు పాపినేని నాగేశ్వరరావుకు సానుభూతిని తెలిపారు. ఈసందర్బంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మాధారం ప్రాంతంలో పాపినేని వెంకటేశ్వర్లు సీపీఐ(ఎం)కు మద్దతుదారుడిగా ఉంటూ కుమారుడు పాపినేని నాగేశ్వరరావు ప్రోత్సహించేవాడన్నారు. పాపినేని వెంకటేశ్వర్లు మృతి ఆ కుటుంబానికే కాక పార్టీకి తీరని లోటన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మూడు శోభన్‌నాయక్, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు అమరనేని కృష్ణ, గాలి అంజయ్య, వజ్జా రామారావు, గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధి నిరోధకతకు పోషకాహారం ఇంటి వస్తువులతో పోషకాహారం

**కారేపల్లి, ఆక్టోబర్16(జనంసాక్షి):**
వ్యాధి నిరోధకతను పెంచుకోవటానికి పోషకాహారం అవసరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీతాబాయి అన్నారు. గురువారం కారేపల్లి మండలం గాంధీనగర్ అంగన్‌వాడి కేంగ్రంలో పోషణ మాసోత్సవాన్ని జరిపారు. పోషకాహారం లభించే కూరగాయాలు, ఇంటి వద్ద లభించే వస్తువులతో తయారి చేసిన పదార్థాలను ప్రదర్శించారు. మునగాకు, కరివేపాకు పొడిని తయారు చేసే విధానాన్ని వివరించారు. గ్రామంలో పోషకాహార ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్బంగా సూపర్‌వైజర్ గీతాబాయి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తీసుకోవలసిన పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఏడు నెలల నుండి పిల్లలకు ఏ విధమైన ఆహారం తినిపించాలనే అంశంపై వివరించారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రం ద్వారా బాలమృతం అందజేశారని ఇది బహుళార్థ ప్రయోజనకారి అని అన్నారు. ఈకార్యంక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, అయాలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## డీసీసీ అధ్యక్ష పదవికి పగడాల మంజుల దరఖాస్తు

**కారేపల్లి, ఆక్టోబర్16(జనంసాక్షి) :**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, కారేపల్లి మండల మాజీ ఎంపీపీ పగడాల మంజుల గురువారం దరఖాస్తు చేశారు. తన దరఖాస్తును పరిశీలించాలని ఏఐసీసీ పరిశీలకులు మహేంద్ర, జనరల్ సెక్రెటరి రవళిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పార్టీ అధికారంలో లేకున్నా కార్యకర్తలకు కొండంత అండగా ఉంటూ పార్టీ క్యాడర్ కాపాడటంలో పగడాల మంజుల కీలక భూమికనో పోషించారు. రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ముఖ్య అనుచరురాలిగా ప్రత్యేక గుర్తింపు ఉన్న పగడాల మంజుల వైరా నియోజవర్గంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తో కలిసి ముందుకు సాగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమంను ప్రజల దరిస్తున్నారు. దరఖాస్తును వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ చేతుల మీదిగా ఏఐసీసీ జనరల్ సెక్రెటరి రవళిరెడ్డికి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ తదితరులు ఉన్నారు.

## దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మునగాల, అక్టోబర్ 16(జనంసాక్షి):**
పిఎసిఎస్ తాడ్వాయి పరిధిలో పిపిసి తాడ్వాయి సెంటర్ మండలంలోని ఏకైక దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రమును పిఐసి చైర్మన్ వి. ఇందిర ఆధ్వర్యంలో మునగాల మండల తహసిల్దార్ సరిత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ వి. ఇందిరా మాట్లాడుతూ, రైతు పండించిన పంటను ఏ దళారి చేతిలో పెట్టి మోసపోకుండా, ధాన్యమును ఆరబెట్టి శుభ్రం చేసుకుని, పిఎసిఎస్ ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ కు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, ఎంఏఓ రాజు, ఏఈఓ నాగు, పిఐసీ మెంబర్ వెంకటనారాయణ, పిఏసిఎస్ తాడ్వాయి కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, సంఘ సిబ్బంది, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బంద్ కు తుడుందెబ్బ మద్దతు

**కారేపల్లి, ఆక్టోబర్16(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై గవర్నర్, రాష్ట్రపతి వైఖరిని నిరసిస్తూ జీవో నెం.9 ఆర్డినెన్సుపై హైకోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల ఐక్య వేధిక అక్టోబర్ 18న ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు తుడుందెబ్బ మద్దతు ఇస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చలి వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక అధ్యక్షులు కల్తి రాంప్రసాద్ లు తెలిపారు. భారతదేశంలో ఆర్ధిక, రాజకీయ, సాంఘిక అసమానతల కారణంగా 1952లో రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు కొంత ఉపశమనం కల్గిందన్నారు. దీనితోనే సంపూర్ణ సామాజిక న్యాయం జరగదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు నేటికి మరింత వెనకబడి ఉన్నారని జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్ హక్కులు, ఉపాధి, ఉద్యోగాలు, విద్యా, రాజకీయ పదవులలో తగిన భాగస్వామ్యం దక్కటం సామాజిక న్యాయమన్నారు. బీసీ వర్గాల న్యాయమైన పోరాటానికి మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు.





## జాగృతి పోలీస్ కళాబృందం అవగాహన సదస్సు

### ✧రహదారి భద్రతే.. జీవితానికి రక్షణ ✧రోడ్డు భద్రత నియమాలు పాటించాలి





**దేవరకొండ, అక్టోబర్ 16 (జనంసాక్షి)**
రహదారిపై ప్రయాణించే ప్రతీ ఒక్కరూ భద్రతా నిబంధనలు పాటించాలని, రహదారి భద్రతే జీవితానికి రక్షణ అని దేవరకొండ సీఐ పి వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని కొండ భీమనపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు దేవరకొండ పోలీస్ శాఖ, డి టీ ఆర్ బి సిబ్బంది, జాగృతి పోలీస్ కళాబృందం, వైద్య విభాగంతో కలిసి రోడ్డు ప్రమాదాలు, రోడ్డు భద్రతా చర్యలు, మైనర్ డ్రైవింగ్, మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, సైబర్ నేరాల గురించి అవగాహన,సోషల్ మీడియా ద్వారా మోసాలు, రోడ్డు ప్రమాదాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు తదితర అంశాలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం కల్పించారు.అనంతరం వైద్య విభాగం సిబ్బంది అత్యవసర సమయంలో ఉపయోగ పడే సిపిఆర్ గురించి అవగాహన కల్పించి ప్రదర్శన చేపట్టారు. ప్రతీ ఒక్క వాహన దారుడు రహదారి భద్రత మీద అవగాహన కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. మీకోసం మీ కుటుంబం ఎదురుచూస్తుంది కాబట్టి వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహిస్తూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి పోలీస్ కళాబృందం, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ డిపో మేనేజర్ బదిలీ

## ఘనంగా సత్కరించిన ఆర్టీసీ ఉద్యోగులు

**దేవరకొండ, అక్టోబర్ 16(జనం సాక్షి)**
దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బండ్లగూడ డిపోకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం దేవరకొండ డిపోలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. బదిలీపై వెళ్తున్న డిపో మేనేజర్ రమేష్ బాబును డిపో అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. డిపోలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది అందరి సహకారంతో డిపోను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపినట్లు తెలిపారు. రాఖీ పౌర్ణమి, దసరా, పండుగల సమయంలో ఉత్తమ సేవలు అందించి డిపోకు మంచి పేరు తీసుకొచ్చిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. డిపోను వదిలి వెళుతున్నందుకు బాధగా ఉందన్నారు. మీ అందరి సహాయ సహకారాలు ఎప్పటికీ మరువలేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పదాల సైదులు, ఎం ఎఫ్ వెలుగు కృష్ణయ్య వెల్ఫేర్ బోర్డు సభ్యులు సమద్, పాపరాజు, టి ఐ దీప్ లాల్ మరియు ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని తొలగింపు కోసం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా



**దేవరకొండ, అక్టోబర్ 16(జనంసాక్షి)**
?నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని హజ్రత్ సయ్యద్ సులేమాన్ షావలి ఖాద్రి దర్గా ముతవలిల కుటుంబ సభ్యులు గురువారం ఆర్డీవో కార్యాలయం, మున్సిపాలిటీ కార్యాలయం ముందల ధర్నా నిర్వహించారు. ఎస్బీఐ ఏటీఎం వెనుకల 405 సర్వే నెంబర్లో కట్టిన అక్రమ నిర్మాణం వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు.?వివరాల్లోకి వెళితే...రెవిన్యూ వాక్ బోర్డు అధికారులు ఇటీవల వచ్చి జాయింట్ సర్వే నిర్వహించి అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని సర్వే నెంబర్ 405 దర్గా ఇనాం భూమిలో ఉన్నట్టు నిర్ధారించారు.ఈ అక్రమ కట్టడాన్ని తొలగింపు మరియు మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ వారు ఇప్పటికే రెండుసార్లు కలెక్టరేట్లో ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. తమ ఆందోళనపై అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాన్ని తొలగించా లని న్యాయం చేయాలని దర్గా ముతవలిల కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## వేముల శ్రీనివాస్ కుటుంబానికి

## ఆరు లక్షల చెక్కు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేత

**కల్లూరు అక్టోబర్ 16(జనంసాక్షి):**



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ని కప్పల బంధం గ్రామానికి చెందిన స్వర్గీయ కామ్రేడ్ వేముల.శ్రీనివాస్ సంస్మరణసభ గురువారం జరిగింది. ఈ కార్యక్ర మానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నేరజాదేవి కల్లూరు మండల విద్యా శాఖ అధి కారిని పి.నివేదిత రాష్ట్ర ఎఫ్ డబుల్ ఎఫ్ కన్వీనర్ జీ.వీ.నాగమల్లేశ్వ రరావు, తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యం లో టీఎస్ యుటిఎఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ స్కీం నుంచి ఆరు లక్షల రూపాయలు చెక్కుని ఎమ్మెల్యే చేతు ల మీదుగా వేముల శ్రీనివాసరావు సతీమణి వేములస్వాతి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, యుటిఎఫ్ జిల్లా మండల కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సేవిక సమితి 90 సంవత్సరాల

# సందర్భంగా వేడుకలు

నేరేడుచర్ల (జనంసాక్షి)
రాష్ట్ర సేవిక సమితి మొదలయి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేరేడుచర్ల లో శోభాయాత్ర నిర్వహించారు.రాష్ట్ర సేవికాసమితి విజయదశమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నారిశక్తి అనేది గొప్ప తరాన్ని నిర్మిస్తుందని రాష్ట్ర సే వికాసమితి 1936 సంవత్సరంలో లక్ష్మీబాయి ఖేల్కర్ మహారాష్ట్రలోని నాగపూర్ లో మొదటగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇమ్మడి అనురాధ మాట్లాడుతూ ఆదవారు ఆదిపరాశక్తి స్వరూపమని అన్ని రంగాల్లో రాణిస్తూ తనను తాను కాపాడుకుంటూ తన కుటుంబాన్ని కాపాడుతూ దేశాన్ని కాపాడే శక్తిగా తయారవ్వాలని అన్నారు. బంటు జనార్ధన్ , మాట్లాడుతూ చెడు మీద మంచి విజయం సాధించినందుకు గుర్తుగా విజయదశమిని జరుపుకుంటాము సమాజంలో ఉన్న చెడును తొలగించడానికి మహిళలందరూ కూడా ముందుకు నడుస్తూ నూతన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని , సమాజానికి దేశానికి శ్రీ యొక్క శక్తి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రాంత సహకార్యవాహిక యాద రేవతి, నేరేడుచర్ల వైదేహి శాఖ ముఖ్య శిక్షిక వీరవెల్లి శ్రీలత, సఖియా, గెల్లి మహాలక్ష్మి, రాధిక, దివ్య, కవిత, మాధవి , శ్రీలత, శోభ, పద్మ, చైత్ర కావ్య, దివ్య,విజయలక్ష్మి, వైష్ణవ, హరిత, సరిత, మంజుల,ఇందిరా,చంద్రకళ, రాజేశ్వరి, రాధా, మంగ ,శైలజ నాగమణి , గాయత్రి , తదితరులు పాల్గొన్నారు





## రాష్ట్ర బంద్ కు వ్యాపార విద్యాసంస్థలు

# సహకరించాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బందుకు జిల్లా వ్యాప్తంగా వాణిజ్య వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, హెూటల్స్ సహకరించాలని పలు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు.బంద్ విజయవంతం చేయాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ జన సమితి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు.రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన తరగతుల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును పార్లమెంట్ లో వెంటనే చట్టం చేయాలని కోరారు.ఈ సమావేశంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు ధర్మార్జున్,గట్ల రమాశంకర్, మందాడి దేవిడ్ కుమార్, వసంత సత్యనారాయణ పిళ్లై, చింతలపాటి శ్రీరాములు, అనంతుల మధు,మట్టిపల్లి సైదులు, బూర వెంకన్న, యాతాకుల రాజయ్య, చలమల నరసింహ, పొంగోటి రంగ, జనార్ధన్, యాదగిరి రావు, భద్రయ్య, నారబోయిన కిరణ్, వెంకట్ యాదవ్,బాశపంగు సునీల్, బచ్చలికూరి గోపి, వేణురాజ్, నిద్ర సంపత్,బొమ్మగాని వినయగౌడ్, పుల్లూరి సింహాద్రి ,భరత్, దండి ప్రవీణ్,రాజు,కుంచం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ రెండో దశ కాల్వ పేరును ఆర్డిఆర్ పేరు పెట్టడం సరికాదు

## కొలిశెట్టి యాదగిరిరావు: సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు

**తుంగతుర్తి అక్టోబర్ 16 (జనంసాక్షి)**
దామోదర్ రెడ్డి సంతాప సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువకు ఆర్డిఆర్ నామకరణం చేయడం సబబు కాదని వెంటనే అట్టిజీవోను ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన అఖిల పక్షాల రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాలకు సాగునీరు తాగునీరు సమగ్రంగా అందాలంటే శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువను తీయాలని పార్లమెంటు లో మాజీ ఎంపీ భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆయన ఎంపీగా ఉన్నప్పుడు పలుసార్లు పోచం పాడు కాలువల ద్వారా నీరు అందించాలని డిమాండ్ చేసే దాంట్లో స్వర్గీయ భీమిరెడ్డి నరసింహారెడ్డి ఎనలేని కృషి చేశాడని అందుకే ఈ రెండో దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెడితేనే అది సార్థకతవు తుందని ఆయన అన్నారు భీమిరెడ్డి నరసింహారెడ్డి భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఈ ప్రాంతంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. ప్రజాప్రతినిధిగా అయిన తర్వాత నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతూ తాను ఎన్నుకున్న ప్రజల కోసం మంచి చేయాలనే దృక్పథంతో ఎల్లవేళలా ప్రజా సమస్యల మీద సమగ్రమైన అవగాహనతో ఉండేవాడని ఈ ప్రాంతం ఎడారిగా మారుతుందని మిట్ట ప్రాంతంగా ఉన్నటువంటి తుంగతుర్తి



సూర్యాపేట లలో శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువను పూర్తి చేస్తేనే ఇక్కడి రైతాంగం పంటలు పండించుకుని సంతృప్తిగా ఉంటారని భావించి గోదావరి జలాలను రప్పించడం కోసం అలుపెరుగని పోరాటాలు చేశాడని అన్నారు. తద్వారా వలసలు పోతున్న కూలీలకు ఉపాధి దొరుకుతుందని ఆయన మనసులో ఆవేదనతో అప్పుడున్న పాలకులను మెప్పించడం కోసం ఎంతో కృషి చేశాడని అన్నారు. నాటి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ చేపట్టడం తిరుమలగిరి ప్రగతి నగర్ వద్ద శిలాఫలకం వేసి ప్రారంభింపజేశాడని అన్నారు. అప్పటి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించక పోవడంతో కాలువ నిర్మాణ పనులు ఆగిపోయాయని అన్నారు. దీంతో గోదావరి జలాల ను రప్పించడం కోసం ఆయన ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు లోపం ఉండడం వల్ల ఆగిపోతే రాస్తారోకాలు. భీమిరెడ్డి నరసింహారెడ్డి శ్రీరాంసాగర్ జలాల కోసం అలుపెరుగని పోరాటం చేశాడని ఆయన ద్వారానే ప్రభుత్వాలు దిగివచ్చి ఈ కాలువను పూర్తి చేశారని అన్నారు. భీమిరెడ్డి త్యాగాలు ఆయన చేసిన పోరాటాలు ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు. అందుకే ఏ ప్రభుత్వం వచ్చినా ఏ నాయకుని అడిగిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు రెండవ దశ కాలువకు భీమిరెడ్డి పేరు పెడితే అభ్యంతరం చెప్పారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా తొందరపాటు నిర్ణయంతో రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడం సమంజసం కాదని అన్నారు వెంటనే ఆ జీవోను విరమింపజేసే వరకు వామపక్షవాదులు, అభ్యుదయవాదులు, ప్రజాసంఘాల నాయకులు, నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, జోగునూరి సుందర్ రావు, తునికి సాయిలు, రైతు సంఘం నాయకులు పల్లా సుదర్శన్, ఉప్పలయ్య, సిపిఐ నాయకులు కోట రామస్వామి, సి పి యు ఎస్ నాయకులు మట్టపల్లి లింగయ్య, సిపిఎం నాయకులు విష్ణుమూర్తి, బోనాల వెంకన్న ,ఉప్పుల సోమయ్య, పాల బిందెల జానయ్య, కాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు 42% రిజర్వేషన్ల సాధనకై ఈనెల 18న జరుగు తెలంగాణ రాష్ట్ర బంద్‌కు ఎం ఆర్ పి ఎస్ సంపూర్ణ మద్దతు జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ

**భువనగిరి,అక్టోబర్ 16 (జనంసాక్షి)**
బీసీలకు రావాల్సిన న్యాయమైన రిజర్వేషన్ల వాటా సాధనలో ఎం ఆర్ పి ఎస్ కార్యకర్తలు జిల్లా మండలాలలో కేంద్రాల లో సీరియస్ గా శ్రమించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టులో సానుకూల నిర్ణయం వచ్చేలా అడ్డంకులన్నిటిని అధిగమించే విధంగా అవసరమైతే పార్లమెంట్ లో చట్టం అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు పాత్ర పోషించాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రేవంత్ రెడ్డి ని ఈ విషయంలో అభినందిస్తున్నాని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన రిజర్వేషన్ల వాటాకు మద్దతుగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చే విధంగా బిజెపి పెద్దలు చొరవ చూపాలి. బీసీల 42% రిజర్వేషన్లకు తెలంగాణలో అన్ని పార్టీల, సంఘాల సంపూర్ణ మద్దతు ఉన్నది. బిజెపి పెద్దలు కూడా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు ప్రకటించారు. కావున బిజెపి రాష్ట్ర పెద్దలు సుప్రీంకోర్టులో ఎలాంటి అడ్డంకి లేకుండా తమ వంతు పాత్ర పోషించాలి. సుప్రీంకోర్టులో ఏదైనా అవరోధం ఏర్పడిన పార్లమెంట్లో చట్టం తీసుకురావాలి.తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ 42% బీసీ ల రిజర్వేషన్ల సాధనలో భాగస్వామ్యమై తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు.ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యసాధనలో బీసీలందించిన సహకారం, భాగస్వామ్యం మేము మర్చిపోలేము, కావున 42% రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటంలో ఎం ఆర్ పి ఎస్ భాగస్వామ్యం అవుతుంది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు రవర్ధన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవేందర్ మాదిగ, జిల్లా కార్యదర్శి లింగస్వామి మాదిగ ,శంకర్ మాదిగ, దాసరి మహేంద్ర, బోయ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరూ సి.పి.ఆర్ శిక్షణను నేర్చుకోవాలి

సమయానికి అమలు చేస్తే వ్యక్తి ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, మండల విద్యాధికారి ప్రభాకర్, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐకేపీ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
వరి కోతలు ప్రారంభమైతున్నందున ప్రభుత్వం అన్ని గ్రామాలలో యుద్ధ ప్రాతిపాదికన ఐకెపి కేంద్రాలను ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో వరి కోతలు ప్రారంభమై 15 రోజులవుతున్న ప్రభుత్వం ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాలలో ఐకెపి కేంద్రాలను ప్రారంభించాలన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కోలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కందాల శంకర్ రెడ్డి, కొప్పుల రజిత, దుగ్గి బ్రహ్మం, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, షేక్ సైదా, వై.వీరాంజనేయులు, పల్లా సుదర్శన్, యానాల సోమయ్య, కుసు సైదులు పాల్గొన్నారు.

### పౌష్టికాహారంపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం - ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత

**మునగాల, అక్టోబర్ 16(జనంసాక్షి):**
స్థానికంగా లభించే పౌష్టికాహారంపై అవగాహన కల్పించడమే కాకుండా పౌష్టికాహారం లోపం వల్ల జరిగే అనర్థాలను మహిళలకు తెలియజేయాలన్నదే పోషణ మాసం ప్రధాన ఉద్దేశమని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత అన్నారు. గురువారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం అంగన్వాడి కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత ప్రారంభించి సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. పోషణమాసం కార్యక్రమం సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో మహిళలు, పిల్లలకు స్థానికంగా లభించే ఆహార పదార్థాల్లో పౌష్టికాహారం ఎందులో ఉంటాయి, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల జరిగే లాభాలు ఏంటి, పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల గర్భిణీలు, పిల్లలు, మహిళల పై ఎలాంటి దుష్ప్రభావాలు పడతాయి అనే విషయాలను అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ద్వారా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలకు త్వరలోనే చీరల పంపిణీ ఉంటుందని తెలిపారు. త్వరలోనే మహిళా సంఘాల సభ్యులందరికీ బతుకమ్మ పండగ చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జి. సుధ, అమీదా,షబానా, సునీత, ఆశావర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.





### బుగ్గబాయిగూడెం గ్రామంలో

## లోపించిన పారిశుధ్య పనులు

### పరిశీలించిన అధికారులు

**వేములపల్లి అక్టోబర్ 16(జనంసాక్షి):**
వేములపల్లి మండలం బుగ్గ బాయిగూడెం గ్రామం లో పారిశుధ్యపనులు లోపించిపోవడంతోమురుగు నీటి కాలువలు సక్రమంగా లేకపోవడంతో గ్రామం లోని వీధులలో మురుగునీరు నిలిచిపోయింది. పారిశుధ్య పనులు మెరుగు పరిచిఅంటువ్యాధులనుఅరికట్టాలని గ్రామస్తులు చేసిన ఫిర్యాదుమేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారిదండజితేందర్ రెడ్డి , తహశీల్దార్ హేమలత గురువారం గ్రామంలో పర్యటించి పారిశుధ్యంలో పించడానికి గల కారణాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఇంటి ముందు డ్రైనేజీలను బ్లాక్ చేయడం వల్ల మురికినీరు రోడ్డుపై చేరిందని తెలిపారు. గతంలో ఉన్న మురుగు కాలువలను పూడ్చి వేయడం వల్ల గ్రామంలో పారిశుధ్యం సమస్య తలెత్తుందని అధికారులు తెలిపారు. డ్రైనేజీ కాలువలను పునరుద్ధరించి మురుగునీరు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి లలిత, ఆర్ఐ స్పందన, గ్రామపంచాయతీ కార్యదర్శి సబిత ,మాజీసర్పంచ్ అనిరెడ్డి నాగలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదు

బిసి జాయింట్ ఆక్షన్ కమిటీ సమన్వయకర్త మెరుగు మధు
భువనగిరి,అక్టోబర్ 16 (జనం సాక్షి )
42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం తప్పదని బీసీ జాయింట్ఆక్షన్ కమిటీ సమన్వయకర్త అన్నారు.జిల్లా గ్రంథాలయ ఆవరణలో బీసీ సంఘాల జాక్ ఆధ్వర్యంలో ఈ నెల 18న తెలంగాణ బీసీ బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల మద్దతుతో బంద్ ను పూర్తిగా విజయవంతం చేస్తామని సమన్వయకర్త మెరుగు మధు అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ నాయకులు ఇటుకల దేవేందర్, దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎస్టి నాయకులు బానోతు భాస్కర్ నాయక్, రాజేష్ నాయక్ బంద్ కు సహకరిస్తూ మాట్లాడారు.కార్యక్రమంలో పెంట నరసింహ, అధికం లక్ష్మీనారాయణ, పోత్నక్ ప్రమోద్ కుమార్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మాయ కృష్ణ, ఇమ్రాన్ అబ్దుల్, శోభన్ బాబు, రేకల శ్రీనివాస్, ఓరుగంటి రమేష్, పిట్టల బాలరాజు, దేవరకొండ నరసింహాచారి, కొత్త నరసింహస్వామి, ఉద్యోగ సంఘాల జేఏసీ మాటూరి అశోక్, సాబాన్కార్ వెంకటేష్,నాకోటి చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలి

**బంద్ కు అన్ని వర్గాల ప్రజలు విద్యా సంస్థలు సహకరించాలి**

**బీసీవిద్యార్థిసంఘంజిల్లాకార్యదర్శి భూపతి నరేష్ గౌడ్**

**మాడ్గులపల్లి అక్టోబర్ 16 (జనంసాక్షి):**
బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీజేఏసీఇచ్చిన పిలుపుమేరకు ఈనెల18నజరిగేతెలంగాణ రాష్ట్ర బంద్ లో పార్టీలకతీతం గా సబ్బండ వర్గాలు బీసీ శ్రేణులు పాల్గొని ఐక్యతను చాటాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ గోడ పత్రికలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంద్ కి సబండ వర్గాల ప్రజలతో పాటు విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు కుల సంఘాలు సంఘీభావం ప్రకటించడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు వ్యాపార వర్గాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ బంద్ ద్వారా బీసీల ఐక్యతను చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని దేశానికి వినిపించడం కోసమే బంద్ చేయాల్సి వస్తుందని బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని ఆయనహెచ్చరించారు..బీసీల ఆత్మ అభిమానాన్ని దెబ్బతీస్తూ బీసీల రిజర్వేషన్లను తగ్గించాలని కుట్రలు చేసే వాళ్లకు బుద్ధి చెప్పేలా బీసీలు ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు రాష్ట్ర బంద్ కు అఖిలపక్ష రాజకీయపార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు



గ్రామస్థాయి నుండిరాష్ట్ర స్థాయి వరకు ఎక్కడికక్కడ బీసీలు జేఏసీలుగా ఏర్పడి బంద్ ను విజయవంతం చేయాలని నరేష్ గౌడ్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కొలగుమ్మ స్వామి, పందిరి రాజశేఖర్ ,పర్వనబోయిన లక్ష్మణ్, బోల్లేపల్లి రాజు, చిత్తలూరి శంకర్, భూపతి మహేష్ ,భూపతి విగ్నేష్, కొల ఉపేందర్ ,బొడ్డు రామకృష్ణ, బొడ్డు చంద్రశేఖర్ ,బంటు సైదులు ,బంటు నగేష్, అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.